# సీఎం కేసీఆర్ సహకారంతో మంథని అభివృద్ధి

- పుట్ట మధుకు అవకాశం ఇస్తే మరింతగా అభివృద్ధి
- ప్రజా ఆశీర్వాద యాత్రలో మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ



సిరిపురంలో పర్యటిస్తున్న మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

మంథని రూరల్, అక్టోబర్ 1: ఒకప్పుడూ చీకట్లో ఉన్న మంథని ప్రాంతాన్ని సీఎం కేసీఆర్ సహకారంతో స్వరాష్ట్రంలో పుట్ట మధూకర్ ఎంతో అభివృద్ధి చేశాడని, రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి పుట్ట మధును ఆశీర్వదించాలని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ ప్రజలను అభ్యర్థించారు. ఆదివారం మండలంలోని బెస్తపల్లి, సిరిపురం, ఉప్పట్ల, పోతారం, విలోచవరం, మల్లెపల్లి గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రను అమె ప్రారంభించారు. ఈసందర్భంగా అమె మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు మంథని నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాడని తెలిపారు. కానీ రెండోసారి అధికారంలో కోల్పోవడంతో ఈ ప్రాంతం కొంత అభివృద్ధికి దూరమైందన్నారు. స్థానికంగా ఉండని ఎమ్మెల్యే ప్రజల కష్టాలను పట్టించుకోకుండా కేవలం తన స్వలాభం చూసుకొని గద్దెనెక్కారని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంతంలో పుట్టిన బిడ్డగా పుట్ట మధూకర్ ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటూ వారికి భరోసా ఇచ్చారన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటుగా పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. దవాఖానలో ఉంటే వారికి ప్రభుత్వం పరంగా ఎల్‌వోసీలు అందించడంతో పాటుగా సొంతంగా కూడా ఖర్చుపెట్టి వైద్యం చేయించిన ఘనత పుట్ట మధుకే దక్కిందన్నారు. ఈ ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచి 40 ఏండ్లు పాలించిన స్థానిక ఎమ్మెల్యే ప్రజలు అనారోగ్యంతో ఉంటే పట్టించుకోలేదని, వారికి కనీసం ఎల్‌వోసీలు అంటే ఏమిటో తెలియవన్నారు. కానీ జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఈ ప్రాంత ప్రజలకు ఎల్‌వోసీలు, సీఎం ఆర్‌ఎఫ్‌లను ఇప్పించారన్నారు. మరో మారు పుట్ట మధూకర్‌కు ఈ ప్రాంత ప్రజలు అండగా ఉంటే రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పుట్ట శైలజకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శైలజ, దండె ప్రసాద్, బడికెల నర్సయ్య, జాగిరి స్వప్నాసదానందం, బండ రవి, ఎరుకల తిరుపతమ్మ, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, నాయకులు సంపత్, రాజయ్య, కుమార్, వీకే రవి, సత్యనారాయణ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పుతున్న పుట్ట మధు

## పుట్ట మధు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరికలు

మంథని రూరల్(ముత్తారం), అక్టోబర్ 01: ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం మంథని నియోజక వర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. వారికి పుట్ట మధు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు అలిశెట్టి మహేశ్, దుండె ప్రకాశ్, పులిపాక రమేశ్, పులిపాక ఎర్రమల్లయ్య, కంచర్ల కొంరయ్య, దొమ్మటి శేఖర్, దుండె మహేశ్, అలిశెట్టి మధుకర్, మార్త సదయ్యతో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు కిషన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్‌రావు, మేడగోని సతీశ్, నాయకులు బందారపు సాగర్, బాపురావు,అలిశెట్టి సుమన్, బొడ్డు శ్రీను పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

ఓదెల, అక్టోబర్ 1: ఓదెల మండల కేంద్రానికి చెందిన పల్కపాటి సదానందం బీఎస్పీ నుంచి సొంత పార్టీ బీఆర్ఎస్‌లోకి ఆదివారం వచ్చారు. అలాగే మరో 20మంది బీఆర్ఎస్‌లో చేరినట్లు బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తెలిపారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పందెన నర్సింగం, కనికిరెడ్డి సతీశ్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-1లో 97 శాతం బొగ్గు ఉత్పత్తి

గోదావరిఖని, అక్టోబర్ 1: సింగరేణి ఆర్జీ–1 ఏరియాలో గడిచిన సెప్టెంబర్ మాసానికి 97 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. గత మాసంలో 3,17,300 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గానూ 3,07, 177 టన్నులతో 97 శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. 2023–24 సంవత్సరానికి 43,80,000 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్ధేశించామన్నారు. వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగిందని, రానున్న రోజుల్లో వంద శాతం ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తామన్నారు. ఇప్పటివరకు 1,619 మంది ఉద్యోగులకు మెడికల్ ఇన్వాలిడేషన్ అవగా 1,397 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించామన్నారు. 126 మందికి రూ.25 లక్షల చొప్పున లంసమ్ అమౌంట్ తీసుకున్నామని, 13 మందికి ఎంఎంసీ ద్వారా నెలకు రూ. 26వేల చొప్పున ఇచ్చామని, ఇప్పటివరకు ఆర్జీ–1లో 1,536 మందికి లబ్ధి చేకూరిందన్నారు. సీపీఆర్ఎంఎస్ ద్వారా ఇప్పటివరకు 5,353 మందికి మెడికల్ కార్డులను పదవీ విరమణ పొందిన కార్మికులకు ఇచ్చినట్లు తెలిపారు. 5,021 మంది తమ కార్డులు రెన్యూవల్ చేసుకున్నారని, 332 మంది ఇంకా రెన్యూవల్ చేయాల్సి ఉందన్నారు. ఆర్జీ–1లో నూతనంగా నిర్మిస్తున్న 17 ఎంఎల్‌డీ మురుగు నీటి శుద్ధి ప్లాంట్ ఎస్‌టీపీ ఏర్పాటు పనులను వేగంగా జరుగుతున్నాయన్నారు. జనవరి 31లోపు అందుబాటులోకి వస్తుందన్నారు.



పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

## ‘గాయత్రీ’లో డాడ్జ్ బాల్ పోటీల నిర్వహణ

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 1: పెద్దపల్లి గాయత్రీ డిగ్రీ, పీజీ కళాశాలలో ఆదివారం రెండో రాష్ట స్థాయి డాడ్జ్ బాల్ పోటలను నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జాతీయ స్థాయికి ఎంపిక చేశారు. ఈనెల 27 నుంచి 29 వరకు మహారాష్ట్రలోని ఎల్లోరాలో జాతీయ స్థాయి డాడ్జ్ బాల్ పోటీలు జరుగనున్నాయని డాడ్జ్ బాల్ స్టాఫ్ సెక్రటరీ పి. ఓదెలు యాదవ్ తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి, విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె. రవీందర్, సత్యనారాయణ, అనిల్, నవీన్, ఎంఎ సమద్, సంపత్, స్రవంతి ఉన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

జ్యోతినగర్, అక్టోబర్ 1: తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు దయా నర్సింగ్ తల్లి దయా మల్లమ్మ శనివారం రాత్రి ఎన్టీపీసీలో అనారోగ్యంతో మృతి చెందారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆదివారం ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఇక్కడ నగరపాలక మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు ఉన్నారు.

## ప్రజా ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిషన్‌రెడ్డి

కమాన్‌పూర్, అక్టోబర్ 1: ఈ నెల 4, 5 తేదీల్లో కమాన్‌పూర్ మండలంలో బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ నిర్వహిసున్న ప్రజా ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి కోరారు. కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహ స్వామి ఆలయ ఆవరణలోని కళ్యాణ మండపంలో ఆదివారం బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఈనెల 4న కమాన్‌పూర్ మండలంలోని క్రాస్ రోడ్డు నుంచి పుట్ట మదన్న ప్రజా ఆశీర్వాద యాత్ర ప్రారంభమవుతుందన్నారు. అక్కడి నుంచి బాపూజీ నగర్, రాజాపూర్, గుండారం, పేరపల్లి, రొంపికుంట, శాలపల్లె, సిద్దిపల్లె, కమాన్ పూర్ మీదుగా రాత్రి వరకు జూలపల్లిలోని శ్రీరాంనగర్‌కు చేరుకుంటుందన్నారు. శ్రీరాంనగర్‌లో బస చేసి మరుసటి రోజు (ఈ నెల 5న) శ్రీరాంనగర్ నుంచి జూలపల్లి, ఆదర్శనగర్‌కు చేరుకుంటుందన్నారు. దీంతో కమాన్‌పూర్ మండలంలోముగిసి రామగిరి మండలంలోని వెంకట్రావ్ పల్లెకు చేరుకుంటుందన్నారు.

### బస ఏర్పాట్ల పరిశీలన

జూలపల్లిలోని శ్రీరాంనగర్‌లో ప్రజా ఆశీర్వాద యాత్రికుడు, మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు బస చేసేందుకు సర్పంచ్ బొల్లపెల్లి శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. బస చేసే స్థలాన్ని శ్రీరాంనగర్‌లో ఎంపిక చేసి చదును కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రదేశాన్ని బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్‌రెడ్డి పర్యవేక్షించారు. ఆయా కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, ఆర్‌బీఎస్ మండలాధ్యక్షుడు గడప కృష్ణమూర్తి, కమన్‌పూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, సర్పంచులు బొల్లపెల్లి శంకర్‌గౌడ్, కొండ వెంకటేశ్, ఎంపీటీసీలు కోలేటి చంద్రశేఖర్, బోనాల వెంకటస్వామి, యూత్ మండలాధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రాచ కొండ రవి, నీలం శ్రీనివాస్, బాద్రపు మల్లేశ్, జాబు సతీశ్, మేడగొని విజయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## పట్టణంలో రోడ్లకు మహర్దశ

- మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతారమేశ్

సుల్తానాబాద్, అక్టోబర్ 1: మేజర్ గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన తర్వాత పట్టణంలో రోడ్లకు మహర్దశ వచ్చిందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతారమేశ్ అన్నారు. అదివారం పట్టణంలోని స్వప్న కాలనీలో ₹6 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడారు. పట్టణంలో పూసాల రోడ్డు, నీరుకుళ్ల రోడ్డు, పాత సుద్దాల రోడ్డు, కాల్వశ్రీరాంపూర్ రోడ్లను కోట్లాది రూపాయలతో అందంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అంతేకాకుండా సెంట్రల్ లైటింగ్‌తో పట్టణ రూపురేఖలు మారనున్నాయన్నారు. అన్నీ వార్డుల్లో ఇప్పటికే సీసీ రోడ్లతో పాటు డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని చెప్పారు. మరో ₹5 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపించామన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సహకారంతో పనులు త్వరగా జరుగుతున్నాయన్నారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ దున్నపోతుల రాజయ్య, పురుషోత్తంరావు ఉన్నారు.

## ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో ‘స్వచ్ఛతా హీ సేవా’



కోల్‌సిటీ: బల్దియా కార్యాలయం ఆవరణలో చీపుర్లతో ఊడుస్తున్న కమిషనర్, ఉద్యోగులు

జ్యోతినగర్, అక్టోబర్ 1: రామగుండం ఎన్టీపీసీ సీఐఎస్ఎఫ్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో స్వచ్ఛతా దివాస్ కార్యక్రమం జరిగింది. టౌన్‌షిప్‌లోని కేంద్రీయ విద్యాలయంలో సీఐఎస్ఎఫ్ అధికారులు, సిబ్బంది స్కూల్ విద్యార్థులతో పెద్ద ఎత్తున సామూహిక పరిశుభ్రత డ్రైవ్ చేపట్టారు. విద్యాలయం ఆవరణంలోని చెత్తను చీపుర్లతో ఊడ్చి, పిచ్చి మొక్కలను, చెత్తను తొలిగించారు. రామగుండం మున్సిపల్ కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్, నగర పాలక డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్, ఎన్టీపీసీ సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాడెంట్ ముఖేశ్‌కుమార్, అసిస్టెంట్ కమాడెంట్ అలోక్ కుమార్‌పాండే, ఇన్‌స్పెక్టర్లు అనిల్‌కుమార్ తెన్నేరి, వీ సతీశ్, రాఖీ కృష్ణన్, ఆర్ఎస్ యాదవ్, కేవీ స్కూల్ ప్రిన్సిపాల్ సర్ధార్ బాషా, సీఐఎస్ఎఫ్ సిబ్బంది, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### రామగుండం బల్దియాలో

కోల్‌సిటీ, అక్టోబర్ 1: రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా చేపట్టారు. ఉదయం కార్యాలయ ఉద్యోగులు, అధికారులు శ్రమదానం చేశారు. కార్యాలయ ఆవరణ అంతా శుభ్రం చేశారు. నగర పాలక కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్ చీపురు పట్టి ఊడ్చి ప్రారంభించారు. అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. ప్లకార్డులను ప్రదర్శించారు. కార్యక్రమంలో నగర పాలక డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, అదికారులు రాజలింగం, శంకర్ రావు, బీదుపల్లి తిరుపతి, పబ్బాల శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్, నగర పాలక సిబ్బంది ఉన్నారు.

## నేటి నుంచి ప్రజా ఆశీర్వాద యాత్ర ప్రారంభం

మంథని రూరల్, అక్టోబర్ 1: మంథని నియోజక వర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్ర సోమవారం నుంచి మంథని మండలంలో ప్రారంభం కానుందని పార్టీ మండలాధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్ తెలిపారు. కాగా ఆదివారం రాత్రి మండలంలోని అడవిసోమన్‌పల్లి వద్ద బస చేసి సోమవారం నుంచి అడవిసోమన్‌పల్లి, నాగేపల్లి, స్వర్ణపల్లి, వెంకటాపూర్,మల్లారం, ఆరెంద, బిట్టుపల్లి, ఖాన్‌సాయిపేట, ఖానాపూర్ క్రాస్‌రోడ్డు, ఎక్లాస్‌పూర్, రచ్చపల్లి, సూరయ్యపల్లి, గంగాపురి గ్రామాల్లో యాత్ర సాగుతుందన్నారు. ప్రజలుపెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.